మీరు మెచ్చే, మీకు నచ్చే, మీరు పాల్గొనే
ఆసక్తికర అంశాల మీ పత్రిక ఇది

# 10″(అ)సహజీవనం” (కథ)

Posted by admin On September 05, 2015 0 Comment




మితిమీరిన వేగం రోడ్డు మీదైనా, జీవితంలోనైనా ప్రమాదమే!

మా పక్కవాటాలోకి రాజ్, శ్రీజ దంపతులు వచ్చేదాకా నా ఆలోచనలు నిశ్చల తటాకంలా వుండేవి. కానీ, ఇప్పుడిప్పుడే ప్రవాహం వేగం పుంజుకుని నయాగరా జలపాతాలవుతున్నాయి. రెండు వాటాలున్న ఈ ఇల్లు మా సొంతం. మా ఆయన ఎలక్ట్రిసిటీ డిపార్ట్ మెంటులో సెక్షన్ ఆఫీసరుగా పని చేస్తున్నాడు. ఉద్యోగం గవర్నమెంటుది, జీవితం సాఫీగా ఎటువంటి భయం, బెంగా లేకుండా గడచిపోతుందన్నది మావాళ్ళ అభిప్రాయం. నాకూ అదే గొప్పగా గర్వంగా అనిపించేది నిన్నా మొన్నటి వరకూ! కానీ, రాజ్, శ్రీజలు పక్కవాటాలో అద్దెకి దిగాక నా ఆలోచనా విధానంలో చాలా మార్పొచ్చింది. రాజ్ హైటెక్ సిటీలోని ఒక ప్రముఖ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. శ్రీజ కాల్ సెంటర్ లో. నిజానికి మాదాపూర్ లో స్థలంకొని ఇల్లు కట్టించే స్తోమత మాకు లేదు. అసలు ఆ ఊహే మాకు అందనిది! కానీ, మా ఆయనకి వాళ్ళ తాతల కాలంనుండీ ఇక్కడ నాలుగొందల గజాల స్థలంలో రెండు వాటాల పాతకాలంనాటి ఇల్లు వుండేది. నాకు పెళ్ళై మొట్టమొదటగా నేను అడుగెట్టింది ఈ ఇంట్లోనే. తర్వాత్తర్వాత నగర ముఖచిత్రం అనూహ్యంగా మారిపోయింది. హైటెక్ సిటీ, మాదాపూర్ పరిసర ప్రాంతాలు ఆకాశంలో ధృవ నక్షత్రాలయ్యాయి. స్థలమెలాగూ వుంది, కనీసం ఇంటినన్నా తన డబ్బుతో మార్పు చేయించాలని మా ఆయన లోన్ తీసుకుని ఇంటిని పాష్ గా డెవలప్ చేశాడు. డెవలపర్ కి ఇవ్వడం వల్ల అద్భుతంగా, చూడ్డానికి రెండుకళ్లు చాలనంత గొప్ప లుక్ తో తయారయ్యింది. నిన్నటిదాకా ఆ ఏరియాకి దిష్టి తగలకుండా ఉన్నట్టున్న మా ఇల్లు ఇప్పుడు ఆ ఏరియాకి తగ్గట్టుగా ఇంద్రభవనంలా వెలిగిపోతోంది. ఎంత అద్దె అయినా పెట్టి రావడానికి చాలామంది సిద్ధపడ్డారు. గొర్రెతోక జీతంతో నెల గడవడానికి సతమతమయ్యే మా ఆయన అంత డబ్బు లోన్ తీసుకుని ఇంటిని ఎందుకు డెవలప్ చేశాడో అర్థమైంది. లోన్ కట్టగా మా ఆయన చేతిలో కొంత డబ్బు ఆడుతోంది. ఆయనకదో ఊరట.

వారాంతంపు రెండురోజుల సెలవులని రాజ్, శ్రీజలు అద్భుతంగా గడిపేవారు. డబ్బు విచ్చలవిడిగా ఖర్చుపెట్టేవారు. సొంత కారుంది. అయినా, ఎక్కడికైనా వెళ్ళాలంటే డ్రైవింగ్ జంజాటం పెట్టుకోకుండా క్యాబ్ పిలిపించుకునేవారు. నాకు వాళ్ళు ఏ ఫ్లాటో, విల్లానో తీసుకోకుండా మా ఇంట్లో అద్దెకి ఎందుకు







తెలుగువెన్నెల.కామ్




దిగాం మాత్రం అర్థమయ్యేది కాదు. ఏదమైనా మా ఇంట్ల దిగి అద్దె చెల్లిస్తున్నందుకు ఆనందంగా వుంది. ఇప్పటిదాకా నూతిలో కప్పలా వున్న నేను వాళ్ళని గమనించడమనే వ్యాపకం పెట్టుకున్నాను. మొదట్లో ఆశ్చర్యంగా అనిపించినా రాన్రాను నామీద వాళ్ళ జీవన విధానం ప్రభావం చూపసాగింది. మేమిద్దరం బయటకెళ్ళడమన్నది ఒక అపురూపం. హోటల్లో తినడమన్నది మరీ అపురూపం. మా కాలనీలో వారానికోసారి సంతలో కూరలు కొనుక్కోవడం, తెలిసున్న మార్వాడీ షాపునుండి సరకులు తెచ్చుకోవడం ఇదే మా జీవితం. మరి వాళ్ళు? షాపింగ్ మాల్స్ కెళ్ళి బరువైన బోలెడన్ని పాలిథీన్ సంచులతో క్యాబ్ లోంచి దిగేవారు. వాటి మీదున్న షాపింగ్ మాల్ పేర్లని చూసి అవి గుర్తుపెట్టుకుని మా ఆయన్ని అక్కడికి నన్నూ తీసుకెళ్ళమని మొదట్లో మారాం, తర్వాత్తర్వాత గొడవా చేయడం మొదలెట్టాను. దానికాయన నింపాదిగా 'అక్కడికా... మనలాంటి వాళ్ళు అక్కడికెళితే ఆరిపోతారు. పిండికొద్దీ రొట్టె!' అని చెప్పాడు. నేను ఉడుకుమోత్తనంతో కసిగా 'కోర్కెలు తీర్చడం చేతకాదు గానీ, చెప్పే నీతులకేం తక్కువ లేదు' మొట్ట మొదటిసారి మా ఆయన్ని మనసులో తిట్టుకున్నాను.

రోజులు గడుస్తున్నాయి. వాళ్ళ విలాసవంత జీవితం చూస్తున్నకొద్దీ నా జీవితంపట్ల నాకు విరక్తిభావం ఎక్కువవుతోంది. అసహనంతో మా ఆయన్ని ఈమధ్య విసుక్కోవడం కూడా ఎక్కువైంది. కొంతమంది జీవితాన్ని పరిపూర్ణంగా అనుభవిస్తారు. మరికొంతమంది మాలా పైస పైసకీ చూసుకుంటూ ఏదో బ్రతకాలి కాబట్టి బ్రతుకీడుస్తుంటారు. ఛీ! ఇదీ ఒక జీవితమేనా? బొత్తిగా కృత్రిమం. జీవంలేని యాంత్రిక జీవితం. నాలో అసహనం, అసంతృప్తి రోజురోజుకీ ఎక్కువవుతోంది.

ఇదిలా వుండగా ఒక రోజు వాళ్ళింట్లోంచి రాజ్, శ్రీజలు ఒకర్నొకరు తిట్టుకుంటున్నట్టుగా కేకలు వినిపించాయి. మా ఆయనింకా ఆఫీసునుండి రాలేదు. కేకల స్థాయి క్రమక్రమంగా పెరుగుతూ అరుపులై చివరకు తోపులాటలు, కొట్టుకోవడం వరకూ వెళ్ళి శ్రీజా ఏడుపు దగ్గర ఆగింది. నాకేం చేయాలో పాలుపోవడం లేదు. అయోమయంగా వుంది.

కాస్సేపటికి విసురుగా వాళ్ళింటి తలుపులు తెరుచుకున్నాయి. రాజ్ కోపంగా, హడావుడిగా పెద్ద పెద్ద అంగలేస్తూ బయటకెళ్ళిపోయాడు.

నేను కాసేపు తటపటాయించి, నెమ్మదిగా తలుపు తోసుకుని లోపలికెళ్ళాను. ఇంటి లోపలి భాగమంతా ఇంద్రభవనంలా మెరిసిపోతోంది. ఎక్కడ చూసినా కొత్తగా మార్కెట్లోకి వచ్చిన వస్తువులే! నేను బెడ్ రూం లోకి వెళ్లాను. శ్రీజ బెడ్ మీద బోర్లా పడుకుని ఏడుస్తోంది.

“నేనొచ్చినట్టు తెలియాలని చిన్నగా దగ్గి “ఏమైంది.. శ్రీజా?” అని అడిగాను. నన్ను చూసి మంచంమీద లేచి కూర్చుంది. కానీ, వెక్కుతూ, ఏడుపాపలేదు.

నేను వంటింట్లోకెళ్ళి, గ్లాసుతో నీళ్ళు తెచ్చిచ్చాను. కొద్దిగా తాగి కుదుటపడింది.

బెడ్ మీద తన పక్కన కూర్చుని “చిలకా గోరింకల్లా చూడముచ్చటగా ఎంత చక్కగా వుండేవారు? ఎవరి దిష్టో తగిలినట్టుగా ఇలా కొట్టుకుంటున్నారేమిటి?” ఆడిగాను.
తనకో సోదరిలా అనిపించానేమో నా భుజం మీద తల ఆన్చి చెప్పడం ప్రారంభించింది.
“మా ఇద్దరి పరిచయం క్యాబ్ లో జరిగిందక్కా! వాళ్ళదీ, మాదీ పక్కపక్క ఆఫీసులే! నా అందం అతన్ని ఆకర్షిస్తే, అతని జెంటిల్మేనిజం నన్ను అతని ప్రేమలో పడేసింది. మా స్నేహం అభిమానమై, ప్రేమగా పరిణతి చెందే పరిస్థితుల్లో ఒక నిర్ణయానికొచ్చాం. అది మీరనుకుంటున్నట్టు పెళ్ళి చేసుకుని మొగుడూ పెళ్ళాలమవ్వాలని కాదు. సహజీవనం చేద్దామని. ఓ రెండు సంవత్సరాలు ఎటువంటి బాదర బందీలు పెట్టుకోకుండా సహజీవనం చేసి, నచ్చితే పెళ్ళి చేసుకుని కలిసుండేట్టు, లేదంటే విడిపోయేట్టు. వ్యామోహం, ఆకర్షణే తప్ప భవిష్యత్తు గురించి ఆలోచించే అవసరం మాకు అప్పుడు కలగలేదు. ముఖ్యంగా నాకు. కానీ, ఈ విషయాలేం మా పెద్దవాళ్ళకి తెలియనివ్వలేదు. కారణం ఇలాంటివి వాళ్ళకి కొత్త... కాదంటారని భయం. తర్వాత కొన్నాళ్లకి విషయం మా పెద్దవాళ్లకి తెలిసింది. ప్రేమించి పెళ్లి చేసుకున్నామని అబద్ధం చెప్పాం! ఇప్పటికీ వాళ్లు మాది ప్రేమ వివాహమనే అనుకుంటున్నారు. చూశారు కదా, మీ ఇంటికొచ్చినప్పటినుండీ మేమెలా విచ్చలవిడిగా తిరిగామో?

కళ్ళకి డబ్బు పొరలు కమ్మేశాయి. ఏంచేస్తున్నామో? ఎలా గడుపుతున్నామో? తెలియనంత! ఆనందం అనుభవిస్తున్నామనుకున్నాం. మాంచి పాష్ డ్యూప్లెక్స్ హౌస్ బుక్ చేసుకుని డౌన్ పేమేంట్ చేసేశాం. తీసుకున్న లోన్ కి ప్రతినెలా పెద్ద మొత్తంలో ఇ.ఎం.ఐ.లు కట్టాలి. మాకొచ్చే జీతానికి అది చాలా తేలికనే అనుకున్నాం. అంతలో మావాళ్ళూ, రాజ్ తరఫువాళ్ళు మాకు పిల్లలు పుట్టడం లేదేమని? ఒత్తిడి చేయసాగారు. మా జల్సాలకు అంతరాయం కలగకుండా, నా అందం చెడి నా కరీర్ పాడవకుండా దానికీ ఓ ప్లానేశాం! అదీ మేమో సరోగసీ మదర్ ని ఏర్పాటు చేసుకుని పిల్లని కనేసి మావాళ్ళ దగ్గర పడేసేట్టు. డబ్బు పడేసి ఓ హాస్పిటల్లో ఒప్పందం కుదుర్చుకున్నాం. ఏడు

నెలల్నుండీ ఓకావిడ అద్దె గర్భంలో మా పిండం పెరుగుతోంది. ఇదిలా వుండగా నాలుగు నెలల క్రితం మా సునాయాస ప్రయాణంలో ఒక భయంకరమైన స్పీడ్ బ్రేకర్ ఎదురైంది. నెల తేడాతో మా ఇద్దరి ఉద్యోగాలూ ఊడిపోయాయి. ఖర్చులకలవాటైన జీవితానికి నిజంగా అదో అశనిపాతం. కొత్త ఉద్యోగం దొరక్క పోతూందాన్న నమ్మకంతో, వున్న రిజర్వ్స్ ఖర్చు పెట్టేసుకున్నాం. మన రాష్ట్రంలోని అననుకూల పరిస్థితులు, సాఫ్ట్ వేర్ పరిశ్రమ కుదేలవడం, కారణాలేమైతేనేం? మేము రోడ్డున పడ్డాం. ఈలోకంలో పడ్డాం. మా ఇద్దరికీ డిప్రెషన్ వచ్చింది. అదీ రాజ్ కి మరీ ఎక్కువగా! తెల్లారి లేచింది మొదలు డబ్బు ఖర్చు చేయడానికి అలవాటుపడ్డ మేము, దీన్ని తట్టుకోలేకపోతున్నాము. సరోగసీ మదర్ డెలివెరీ టైమ్ దగ్గర పడిందని డబ్బు సిద్ధం చేసుకోమని హాస్పిటల్ నుండి ఫోన్లు, బ్యాంక్ నుండి ఇ.ఎం.ఐ. కట్టమని రిమైండర్ కాల్స్. ఒత్తిడి తట్టుకోలేక ఈరోజు రాజ్ బరస్ట్ అయ్యాడు. 'మనది సహజీవనం కాబట్టి విడిపోదాం, ఎవరి దారి వారు చూసుకుందాం!' అంటున్నాడు. సరొగేట్ మదర్ సంగతి మర్చిపొమ్మంటున్నాడు. 'మనకే ఠికానా లేదు మనకో గుదిబండా' అంటున్నాడు. ఒక మగాడిగా అతనలాగే అనగలడు, అంటాడు. కానీ, ఒక ఆడదానిగా దాన్ని జీర్ణించుకోలేకపోతున్నాను. అదే గొడవేసుకున్నాను. రాజ్ వెళ్ళిపోయాడు. నాకు తెలిసి ఇహ రాడు. ఈ హైటెక్ జీవితాలంతే, క్షణభంగురాలు. నేనూ ఆత్మహత్య చేసుకుందామనుకున్నాను. కానీ అలా చేసుకోను. ఎలాగైనా డబ్బు సమకూర్చుకుని నా పిల్లని సొంతం చేసుకుని మళ్ళీ జీవితం ప్రారంభిస్తాను. అంతవరకూ మీరు సపోర్ట్ చేస్తే మీ ఇంట్లో వుంటా, లేదంటే రేపే ఖాళీ చేసి వెళ్ళిపోతాను. అద్దె క్రింద ఈ ఇంట్లోని వస్తువులని [illegible]గా. పరిస్థితులు విషమిస్తే పారిపోయే [illegible]

Press "CTRL + ALT + Z" to toggle Breaking News Alert ON/OFF.
Breaking News Alert will remain in this state until you toggle ON/OFF again. Visit our website for details. Click this box to remove.

[illegible] మొన్నటి జీవితాల్లోని ప్రశాంతత వీళ్ళ జీవితాల్లో ఎక్కడుంది? రంగుటద్దాలతో జీవితం చూడ్డం అలవాటయి, కబోదులయితే ఎలా వుంటుందో అలా వుంటోంది వాళ్ళ పరిస్థితి. ఆ వయసులో అది నరకమే! తట్టుకోగలరా? అందుకేగా విలువైన జీవితాన్ని అంతం చేసుకునే వైపుగా కదుల్తున్నారు.

ఇప్పుడు మళ్ళీ నా మనసు నిశ్చల తటాకమయింది. నా జీవితమే గొప్పది. మా ఆయనే గొప్పవాడు. పెళ్ళయినప్పటినుండీ కంటిమీద చుక్క నీరు నిలవకుండా, ఉన్నంతల్లో ఏ లోటూ రానీయకుండా చూసుకుంటున్నాడు. ఈరోజు నుండి నా జీవితాన్ని మరొకరి జీవితంతో కంపేర్ చేయడం మానుకున్నాను. మానసిక ప్రశాంతతకి అదే మూలం అని తెలుసుకున్నాను. చూస్తున్న కొద్దీ ప్రపంచం విస్తృతమవుతుంది. దాన్ని చుట్టాలన్న ప్రయత్నంలో మానసిక ప్రశాంతతని, జీవితాన్నీ కోల్పోతాం. అదా మనం కోరుకునేది? ఒక విధంగా నూతిలో కప్ప జీవితమే బెటర్. కదండీ!

« Previous

Next »

3

Comments
Like గోపీకృష్ణమాదార్యులు నల్లాన్ చక్రవర్తుల and 4 others like this.

0 Comments
Sort by
Top
Add a comment...

Choose File No file chosen
Facebook Comments Plugin

0 Comments
Sort by
Top
Add a comment...

Choose File No file chosen
Facebook Comments Plugin

yaaminii © 2015

Designed by Design-Destination